ప్రెస్ రిలీజు -1 హైదరాబాదు, 16,జూలై 2018.

ఈ నెల 17న ఉదయం 11.00 గంటలకు నిర్వహించే బల్కంపేట శ్రీ ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణోత్సవం ఏర్పాట్లను సోమవారం రాష్ట్ర పశుసంవర్ధక, మత్య్స, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పరిశీలించారు. తెలంగాణా ప్రభుత్వం వచ్చిన తరువాతనే మన పండుగలకు గుర్తింపు లభించిందని తెలిపారు. బోనాలను రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించి నిర్వహాణ ఖర్చులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పండుగలను వైభవంగా, బ్రహ్మాండంగా జరుపుకుంటున్నామని తెలిపారు. దాదాపు రెండున్నర లక్షల మంది భక్తులు అమ్మవారి కళ్యాణాన్ని తిలకించి, దర్శనం చేసుకునేందుకు వస్తారని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం నిర్మించిన బార్కేడింగ్ క్యూలైన్లు, కళ్యాణమండపం పనులను తనిఖీ చేసారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భక్తుల భద్రతకై రెండు ప్లాటూన్ల మహిళా పోలీసు సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. సిసి కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్యూలైన్లలో కూడా త్రాగునీటి సదుపాయాన్ని కల్పించామని చెప్పారు. 24 గంటలు పని చేసేవిధంగా రెండు బృందాలతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బల్కంపేటకు 25 ప్రాంతాల నుండి 125 ప్రత్యేక బస్సులను టిఎస్ ఆర్టీసీ నడపనున్నట్లు తెలిపారు. అమ్మవారి కళ్యాణోత్సవాన్ని భక్తులందరికి కనిపించే విధంగా ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భక్తుల సౌకర్యార్థం 25 మంది దాతలు అన్నదానాలు చేసేందుకు ముందుకువచ్చారని అక్కడ నీటి వసతిని, విద్యుత్తు సదుపాయాన్ని కల్పించి సానిటేషన్ సిబ్బందిని నియమించినట్లు మంత్రి తెలిపారు.

ఈ పర్యటనలో జిహెచ్ఎంసి జోనల్ కమీషనర్ భారతి హోళికేరి, వాటర్ వర్క్స్ డైరెక్టర్ ఆపరేషన్స్ కృష్ణ, స్థానిక కార్పొరేటర్ శేషుకుమారి, దేవస్థానం ఈఓ ఎం.వి.శర్మ, డిసిపి విశ్వప్రసాద్, రెవెన్యూ, విద్యుత్తు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈ-----------------------------------------------------------

సహాయ సంచాలకులు, స.పౌ.సం.శాఖ, హైదరాబాద్ కార్యాలయము వారిచే జారీ చేయనైనది.